ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 14 ఆగస్టు 2025 పేజీలు : 10



పొచ్చెర జలపాతం

# సందర్శన నిలిపివేత

-జలపాతం వద్దకు పర్యాటకులకు అనుమతి నో
-ప్రమాదకరంగా ప్రవాహం పరేషన్ వద్దు
-బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్

వార్త 2లో



# అప్రమత్తమైన అధికారులు

సాత్నాల ప్రాజెక్టు, పెనుగంగా నదిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

2లో

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో

# దంచికొట్టిన వర్షం

- ఉప్పొంగి వంతెనలపై నుండి పారిన వాగులు
- వరదలకు నిండిన చెరువులు పలు చోట్ల తెగిపోయిన వంతెనలు, రోడ్లు, చెరువులు
- అనేక చోట్ల స్థంబించినజన జీవనం, రాకపోకలు
- వేలాది ఎకరాల్లో కొట్టుకు పోయిన పంటలు

ఆదిలాబాద్ జిల్లా ఒక్క సారిగా ఉలిక్కిపడింది. గత వారం రో జులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మద్య మద్య లో తేలికగా కురుస్తూనే ఒక్క సారిగా దంచి కొట్టింది. బుధ వారం ఆదిలాబాద్ జిల్లాలో తె ల్ల వారుజాము న భారీ వర్షం కురిసింది. ఎటు చూసినా జ నం స్తంభించిపో యింది. రెండు రోజులు తేలికపాటిగా కురిసి బుధవారం ఉదయం దంచి కొట్టింది.





# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్

వార్త 7లో

## మృతుడి కుటుంబాన్ని పరామర్శిన

# మంత్రి వివేక్ వెంకటస్వామి..

**మందమర్రి , ఆగష్టు 13( ప్రజాజ్యోతి):** పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ సజ్జు కుటుంబ సభ్యులను మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి బుధవారం ఉదయం పరామర్శించారు. సజ్జు సోదరుడు గులాం గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి కన్నుమూసారు. గులాం సింగరేణిలో శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తు మరోవైపు పట్టణంలో మైనారిటీ హక్కులు కోసం తన గళం వినిపిస్తూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతు నిరుపేదలకు అండగా నిలిచారు. గులాం మరణ వార్త తెలుసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి చలించిపోయారు. నాలుగు రోజుల క్రితం గులాం ఆరోగ్య పరిస్థితి గురించి సింగరేణి అధికారులు ఆసుపత్రి వైద్యులతో మంత్రి వివేక్ మాట్లాడటం జరిగింది. దీపక్ నగర్ లోని గులాం నివాసానికి మంత్రి చేరుకొని మృతదేహాన్నికి నివాళులు అర్పించారు. పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గులాం మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాదు కాంగ్రెస్ పార్టీకి సమాజానికి తీరని లోటు అని అన్నారు..



# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో దంచికొట్టిన వర్షం

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 13,(ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ఒక్క సారిగా ఉలిక్కిపడింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మధ్య మధ్య లో తేలికగా కురుస్తూనే ఒక్క సారిగా దంచి కొట్టింది. బుధ వారం ఆదిలాబాద్ జిల్లాలో తె ల్ల వారుజాము న భారీ వర్షం కురిసింది. ఎటు చూసినా జ నం స్తంభించిపోయింది. రెండు రోజులు తేలికపాటిగా కురిసి బుధవారం ఉదయం దంచి కొట్టింది. దీంతో పలు చోట్ల కల్వర్టులు, వంతెనలు, రో డ్లు,తెగి కొట్టుకు పోయాయి. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామా లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు విరిగిపడినట్లు సమా చారం. వేలాది ఎకరాల్లో పంట పొలాలు కొట్టుకుపోయాయి. అనేక చోట్ల పంటలు నీటము నిగాయి.లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జల మయ మయ్యా యి. జనజీవనం పూర్తిగా స్తం భించింది. అనేక గ్రామీణ ప్రాం తాలలో వరదలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు ఉప్పొంగి పొరిలి పారాయి. తలమడుగు మండలం కోడద్, హస్నాపూర్ గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారిపై నుం డి వాగు ఉప్పొంగి పారడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. దీంతో పాటుగా ఇచ్చోడ, సిరికొండ, బజార్ హ త్నూర్, బోథ్, నేరడిగొండ, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, నా ర్నూర్, తాంసి , జైనూర్, ఉ ట్నూర్, జైనథ్, తలమడుగు, మండలాల్లో, నిర్మల్ ఆసిఫా బాద్, మంచిర్యాల జిల్లాలో కూడా వాగులు ఉప్పొంగి పా రడంతో ఆ గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. క ల్వర్టుల పైనుంచి వరద నీరు ఉప్పొంగి పారింది. ఈ ప్రాంతా లకు కూడా రాకపోకలు కొద్ది సే పు నిలిచిపోయాయి. వర్షాలు పడుతున్న దృష్ట్యా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తో పా టు ఉన్నతాధికారులు స్థానిక ప్రజలను, అధికారుల ను అప్ర మత్తం చేశారు.లోతట్టు ప్రాం తాల ప్రజలు బిక్కు బిక్కుమం టూ కాలం గడిపుతున్నారు. తెల్లవారుజాము నుంచే ఇళ్ల ల్లోకి నీరు చేరడం వల్ల సరుకు లన్నీ నీటికి తడిసి ముద్దయ్యా యి. తినడానికి తిండి లేక, వం డుకోడానికి సామాగ్రి లేక ఎం దరో మంది రోడ్డున పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోని గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లో నయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని దుబార్ పేట్ కు ఈ సారి వరద నుంచి ఉపశమనం లభించిం ది. ఆ గ్రామ సమీపం ఇచ్చోడ బైపాస్ రోడ్డు మధ్యలో నూతన కల్వర్టు నిర్మించడం వల్ల ఈ సారి వరద ముప్పు తప్పింది.

ఇచ్చోడ నుండి సిరిచెల్మ వెళ్లే రహదారి పై ఇచ్చోడ సమీపం లో గతంలో రోడ్డు కొట్టుకు పో యింది అయితే ఈసారి శాశ్వ త రోడ్డు పై కల్వర్టు నిర్మించ డం వల్ల ఈ ప్రాంతానికి చెంది న వారికి కూడా కొద్దిగా వరద ముప్పు తప్పింది. సిరికొండ మండల కేంద్రం సమీ పంలో ఉన్న కొండాపూర్ తాత్కాలిక బ్రిడ్జి పై నుంచి మళ్లీ వరద నీ రు ఉప్పొంగి పారింది. కొత్తగా నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పను లు నాలుగు సంవత్సరాలు గ డుస్తున్నా ఇంకా పూర్తికి నోచుకోవడం లేదు. ఈ బ్రిడ్జి ని ర్మాణంలో కాంట్రాక్టర్ తీవ్ర జాప్యం చేస్తున్నారు. అయిన ప్పటికీ అధికారులు అటువైపు కాన్నెత్తి చూడలేకపోతున్నారు. అధికారులు, పాలకులు, తా త్కాలిక రోడ్డు కు తరుచుగా మరమ్మతులు చేయడం వల్ల కోట్లాది రూపాయలు బూడిద ల పోసిన పన్నీరులా మారుతు న్నాయి. బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షం వల్ల కొండాపూర్ బ్రిడ్జి, పాత రోడ్డు మళ్లీ కొట్టుకుపోయింది. గతం లో కొండాపూ ర్ సమీపం లో నూతన బ్రిడ్జి మంజూరైన ప్పటి కీ నాలుగు సంవత్సరాలుగా ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఇదిలా ఉండగా సిరికొండ మండలంలోని కుంటగూడ, తుమ్మ ల్ పాడు, ధర్మసాగర్, నారాయణపూర్, తదితర గ్రామాల సమీపంలో ఉన్న కల్వర్టుల పై నుంచి వరద నీరు ఉప్పొంగి పారింది. దీంతో మండలంలో ఇంకా అనేక గ్రామాలలో రోడ్లు, కోతకు గురైనట్లు సమాచారం. గతంలో ఈ మండలం లో అనే క గ్రామాల్లో ప్రజల రాక పోకల కు అంతరాయం కలగకుండా లక్షలాది రూపాయలు వెచ్చిం చి పాత బ్రిడ్జీలకు మరమ్మతు లు జరిపించారు. తాత్కాలిక రోడ్డు నిర్మించారు. ఇచ్చోడ, సి రికొండ, బజార్ హత్నూర్, బోథ్, ఇంద్రవెల్లి, నేరడిగొండ, గుడిహత్నూర్, జైనథ్, బేల, తాంసి, తలమడుగు, నార్నూ ర్, బీంపూర్, గాదిగూడ, ఉ ట్నూర్, తదితర మండలాల్లో సైతం వాగులు ఉప్పొంగి పొ ర్లాయి. ఈ మండలాల్లో కూడా అనేక రోడ్లు కల్వర్టులు కొట్టుకు పోయి నట్లు సమాచారం. వా గుల పక్కన ఉన్న వేలాది ఎ కరాల్లో పంటలు తీవ్రంగా కొట్టుకుపోయాయి. వేలాది ఎకరా లలో పంట నష్టం వాటిల్లింది. వేలాది ఎకరాలలో పంట పొ లాలు, కోతకు గురయ్యాయి. నిర్మల్,



ఆసిఫాబాద్, మంచి ర్యాల, తదితర జిల్లాల లో సైతం వాగులు పెద్ద ఎత్తున ఉ ప్పొంగి పారాయి. చెరువులు పూర్తిగా నిండి తెగిపోయే ప్ర మాదస్థితికి చేరుకున్నాయి. నేరడిగొండ మండలం కుంటా ల, బోథ్ మండలం పొచ్చెర, ఇచ్చోడ మండలం గాయిత్రి జలపాతాలు ఉప్పొంగి పార డం తో అక్కడికి ప్రయాణికుల ను, సందర్శకుల ను నిలిపి వే శారు. పొచ్చెర జలపాతం వద్ద కూడా వరద ఉధృతి వల్ల సం దర్శకులను ఎవరిని కూడా అ నుమతి ఇవ్వడం లేదు. ప్రాజె క్టులు సైతం పూర్తిగా నిండి పో యాయి. ప్రాజెక్టులలో నీరు పె ద్ద ఎత్తున చేరడం వల్ల అధికా రులు అప్రమత్త మయ్యారు. ఆదిలాబాద్ జిల్లా సాథ్ నాల, మత్తడి వాగు, పెన్ గంగా ప్రాజె క్టులలోకి భారీగా నీరు వచ్చి చే రుతుంది. నిర్మల్ జిల్లా కడెం, గ డెన్న వాగు, స్వర్ణ ప్రాజెక్టులకు నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరీం ది. దీంతో అధికారులు అప్రమ త్త మై రెడ్ అలర్ట్ ప్రకటించి ది గువ ప్రాంతాల లోతట్టు ప్రాం తాల గ్రామాల ప్రజలను అప్ర మత్తం చేశారు. పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలిస్తున్నారు. ప్రా జె క్టులలో నీటిమట్టం పెరిగిపో వ డంతో గేట్లు ఎత్తి వేస్తూ నీటిని వెనువెంటనే కిందికి వదులు తున్నారు.

ఉగ్రరూపం దాల్చిన పెన్ గంగా

తెలంగాణ జిల్లాలతో పాటు మహారాష్ట్రలో కూడా ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కుర వడం వల్ల పెన్ గంగా నది ఉ ప్పొంగిపారుతోంది. పెన్ గంగా నదిలోకి వరద నీరు పోటెత్త డంతో అధికారులు ఆ పరివా హక ప్రాంత ప్రజలను,రైతుల ను అప్రమత్తం చేశారు. ఈ పరి వాహ ప్రాంతాలలో ఉన్న గ్రా మాల ప్రజలను సురక్షిత ప్రాం తాలకు తరలిస్తున్నారు. ఈ ప రివాహక ప్రాంతాల్లో ఉన్న వే లాది ఎకరాల్లో పంటలు తీవ్రం గా దెబ్బతిన్నాయి. వేలాది ఎ కరాలలో పంట కొట్టుకు పో యింది.

నిండిన శ్రీరాం సాగర్ (పోచంపాడు)ప్రాజెక్టు.....

నిజామాబాద్, నిర్మల్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఉన్న శ్రీరామ్ సాగర్ (పోచంపాడు) ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయిం ది. తెలంగాణ మహారాష్ట్ర ప్రాం తాలలో భారీ వర్షాలు కురిడం వల్ల ఈ ప్రాజెక్టులో నీటిమట్టం కంటే అధికంగా వరద నీరు చే రింది. ఏ క్షణంలోనైనా గేట్లు తె రిచే అవకాశాలు ఉన్నాయి. దీంతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పరివాహ ప్రాంత ప్రజలను అ ప్రమత్తం చేశారు. నిర్మల్ జిల్లా లోని అనేక గ్రామాలు పరివా హక ప్రాంతాలుగా ఉన్నాయి. నిర్మల్, ముధోల్, ఖానాపూర్, ప్రాంతాలలోని అనేక గ్రామాల లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద నీరు వదలడంతో ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దీం తో ఆ ప్రాంత ప్రజలను అప్రమ త్తం చేశారు. సోన్ వాగు పరివా హక ప్రాంత ప్రజలందరినీ సుర క్షిత ప్రాంతాలకు తరలించే ఏ ర్పాట్లు చేస్తున్నారు.

అప్రమత్తమైన పోలీసులు

వచ్చే రెండు మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశా లు ఉన్నాయని భావించిన ఎస్పీ జిల్లా వ్యాప్తంగా పోలీసు లను అప్రమత్తం చేశారు. ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులను అప్రమత్తం చేశారు. ఉప్పోంగి పారే వాగులు చెరువుల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.



# పొచ్చెర జలపాతం సందర్శన నిలిపివేత

**-జలపాతం వద్దకు పర్యాటకులకు అనుమతి నో**

**-ప్రమాదకరంగా ప్రవాహం పరేషన్ వద్దు**

**-బోథ్ అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్**

**బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని పొచ్చర జలపాతం సందర్శనకు భారీ వర్షాల కారణంగా పర్యటనకు అనుమతి లేదని బుధవారం అటవీ క్షేత్ర అధికారి టి ప్రణయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ నుండి అత్యధికంగా నీరు రావడం తో ఉద్రుతంగా ప్రవాహం ఉండటం మూలంగా పర్యటకుల కు అనుమతి లేదని జలపాతం సందర్శనకు రావద్దని తెలిపారు. ముఖ్యంగ పర్యాటక సందర్శకులకు అనుమతించట్లేదని తెలియజేశారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారుల హెచ్చరికల వల్ల పర్యటకులు ఎలాంటి ప్రమాద బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా అనుమతి నిరాకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పరిస్థితిని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరు ప్రవాహాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. పర్యాటకులు సహకరించాలని కోరారు.

# అప్రమత్తమైన అధికారులు

**సాత్నాల ప్రాజెక్టు, పెనుగంగా నదిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**





**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందు లో భాగంగా ముందస్తుగా బు ధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ కలిసి స్థానిక సాత్నాల ప్రా జెక్టును పరిశీలించారు. ముం దస్తు చర్యల్లో భాగంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకుండా ఉండాల ని విజ్ఞప్తి చేశారు. మత్స్యకా రులు వేటకు వెళ్లకుండా ఉం డాలని అదేవిధంగా ప్రజలు ప ర్యాటకులు జలపాతాల వద్ద కు వెళ్లకుండా ఉండాలని సూ చించారు. వాగులు కల్వర్టుల పై నుండి ప్రవహించే ప్రాంతాల లో ప్రత్యేకంగా సిబ్బందిని ఏ ర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని, వాటిని దాట కుండా ఉండాలని తెలిపారు.రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. వర్షాల కా రణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉన్నందు న, ఎవరూ వాటిని దాటే ప్రయ త్నం చేయవద్దన్నారు. అలాగే, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తు న్న వారు ఎవరైనా ఉంటే సుర క్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల ని కోరారు. రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసు కోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్స్ పార్మర్స్, ముట్టుకోరాద ని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో అనాథ పిల్లలకు దుస్తుల పంపిణి

## పేద వృద్దురాలికి నిత్యావసర సరకుల అందజేత

ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)



లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆద్వర్యంలో బుధవారం సాయి నగర్ లొ గల విశ్వశాంతి గురుకుల విద్యాలయంలో 10 మంది అనాథ పిల్లలకు దుస్తులను పంపిణి చేశారుఅలాగే నిరుపేద వృద్దురాలు సూరారపు నర్సవ్వకు 2 వేల రూపాయల విలువైన నిత్యావసర సరకులు, వెయ్యి రూపాయల నగదు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ సాదుల వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఖానాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అనాదిగా భారత దేశం దాతృత్వానికి పెట్టింది పేరని, గౌతమ బుద్ధుడు తమ సర్వస్వాన్ని దానం చేసి నిస్వార్థ జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది రూపాయల విలువైన సేవాకార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత కార్యదర్శి లయన్ రాఘమల్ల రాజశేఖర్,కోశాధికారి లయన్ పీసర రాంచంధర్,డి.సిలు లయన్ పాలెపు సుదర్శన్,లయన్ కారింగుల వెంకటేశ్వర్లు, విశ్వశాంతి గురుకుల విద్యాలయం డైరెక్టర్ గద్వాలసుభాష్ ప్రధానోపాధ్యాయురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

## మస్కాపూర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)

సమాజం లోని ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగి పర్యావరణాన్ని పరిరక్షించాలని మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి లో సమతౌల్యం లోపించడంతో అతివృష్టి,అనావృష్టి పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని,వనరులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఈ రోజు ఉదయం తమ తల్లి తో కలసి మొక్కలు నాటిన 15 మంది విద్యార్థుల వివరాలను కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పోర్టల్ లో నమోదు చేసి ఫోటో తో కూడిన ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. అంతకు ముందు మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను ఉపాధ్యాయులు, విద్యార్థులు చేసారు. ఈ కార్యక్రమంలో తొంటి శంకర్,కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,రాపర్తి కిషన్ ప్రసాద్,సయ్యద్ ఫరాజ్,గడప దీప్తి,బాదోల్ల రవి కుమార్,దొగ్గాండ్ లక్ష్మణ్ రావు,మేకల చందన,షఫీ,విజయకుమార్, నామాల సురేష్,రాజేందర్, వినోద్ రాజ్, రాజ్ శ్రీనివాస్, జ్యోతి, పుప్పాల స్వప్న, రమేష్,సృజన,గంగాధర్, ఝాన్సీరాణి, ప్రకాశ్ పాల్గొన్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఖానాపూర్ రూరల్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి) ఖానాపూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి చిక్యాల రత్నాకర్ రావు మేడం పెల్లి కు గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు అధిక వర్షాల దృశ్య విద్యుత్ స్తంభాలను తాకరాదని తడిసిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని చెరువుల్లో కుంటల్లో స్నానాలకు ఈదడానికి వెళ్లరాలని ప్రచారం చేశారు 72 గంటల పాటు వర్ష సూచన ఉన్నందున ప్రజలు ప్రమాదం బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు మేడం పెల్లి తో పాటు సుర్జాపూర్ బాదనకుర్తి గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజలకు ప్రచారం ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# భారీ వర్షాల కారణంగా గ్రామస్థుల రక్షణ కోసం కొత్తపల్లి వాగు వద్ద పోలీసుల విధులు

బజార్హత్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 13

బజార్హత్నూర్ మండలంలో గత రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి వాగు పొంగి ప్రవహించడం తో పాటు భారీ వర్షాల కారణంగా.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు.గ్రామస్థులు ఎవరు కూడా వరద ఉధృతికి వాగు దాటి బయటకు వెళ్ళకుండా .అలాగే బయట నుండి వాగు దాటి ఆ గ్రామానికి ఎవరు పోకుండా ఆపివేయడం జరిగింది.వాగు వద్ద బోథ్ సి.ఐ వెంకటేశ్వర్ రావు మరియు



బజార్ హత్నూర్ ఎస్.ఐ.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న.. పోలీసులు..శేఖర్( పి. సి),ప్రకాష్ (హెచ్.జి.) గ్రామస్తులు..



# గ్రామీణ జీవనానికి వ్యవసాయమే మూలాధారం..

బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో పేద దిగువ మధ్య తరగతి కుటుంబాల రైతులందరూ వ్యవసాయమే మూలాధారంగా జీవనం కొనసాగిస్తున్నారని అయ్యప్ప ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు తుల



రవి వ్యవసాయ ఉత్పత్తుల సమన్వయకర్త ఏలేటి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సోనాల మండల కేంద్రంలో వ్యవసాయదారుల కోసం కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్(బీపీసీఎల్) ఆధ్వర్యంలో ' వ్యవసాయ ఉత్సవం' పేరిట గ్రామీణ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పత్తి, సోయా, కంది వంటి వివిధ రకాల పంటల పట్ల తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తగిన మోతాదులో క్రిమిసంహారక మందులను అవసరమైనంత మేరకే వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సోనాల గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.



# పట్టు వీడని పోరాట స్ఫూర్తి ఎట్టకేలకు టైగర్ జోన్ రాకపోకలు షురూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)

గత అనేక సంవత్సరాల పుష్కరకాలంగా టైగర్ జోన్ పేరా అటవీశాఖ అధికారులు రాత్రిపూట వాహానాలను నిలిపివేయడం జరిగింది దీంతో ఇటీవల అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలిచిన ఆదివాసి పోరు బిడ్డ ఈ సమస్యపై స్పందించి పట్టు వదలని విక్రమార్కుడిలా టైగర్ జోన్ ఎత్తివేసేంత వరకు పోరాటం చేసి ఎట్టకేలకు బుధవారం జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్ పోస్ట్ బుధవారం పచ్చజెండా ఊపి ప్రారంభించడం శుభసూచకం జన్నారం అటవీశాఖ డివిజన్ పరిధిలో గల తపాలాపూర్ చెక్ పోస్ట్ ఏర్పాటుచేసి భారీ వాహానాల రాకపోకలని రాత్రి పూట నిషేధించారు దీంతో అనేక సంవత్సరాలుగా అదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుతం మంచిర్యాల జిల్లా నుండి వయ జన్నారం ఇంధన్ పల్లి మీదుగా ఉట్నూరుకు మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి వయా జన్నారం ఇంధన్ పల్లి మీదుగా కడం ఖానాపూర్ ప్రాంతాలకు ప్రయాణికులతో పాటు భారీ వాహానాలకు రాకపోకలు బంద్ వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్నారు ప్రస్తుతం సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు భారీ వాహానాలకు కొంత రుసుమును చెల్లించి ప్రయాణించే విధంగా సడలింపు చేయడం సంతోషకరం ఈ మేరకు ఖానాపూర్ నియోజకవర్గం లోని ప్రజలు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# సామాజిక సేవలో ఉమేష్ ఒక ఆణిముత్యం

-బోథ్ ప్రతి సమస్యలకు ఆయనే పరిష్కారం

-సమస్యనా మొదటగా ప్రతి మది మదిలో మెదిలే పేరు ఉమేష్

-పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం.

-తన ప్రతి కార్యక్రమం ప్రజాహితమే

రక్తదానం ప్రాణ దానంతో సమానం.

-రక్తదాన శిబిరమ్ నిర్వహించడం భినందనీయం

-ఉమేష్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివి

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్.

-130 యూనిట్ల రక్తదానం చేసిన యువజన సంఘాల సభ్యులు.

-ఘనంగా సామాజిక సేవకుడు చట్ల ఉమేష్ జన్మదిన వేడుకలు.





బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. సామాజిక సేవకుడు సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పరిచయ గార్డెన్లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా 130 యూనిట్ల రక్తదానం చేశారు. దీనికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వీడీసీ అధ్యక్షులు అల్లకొండ పోతున్న, సీఐ వెంకటేశ్వరరావు,ఎస్సై శ్రీ సాయి, కాంగ్రెస్ నాయకులు అబ్రార్, అజర్ ఖాన్, రహీముద్దీన్, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ - ప్రతిజ్ఞ




కుంటాల, ఆగస్టు 13,(ప్రజా జ్యోతి):

కుంటాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుదవారం రోజున గౌరవ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారి ఆదేశాల ప్రకారం కళాశాల ప్రిన్సిపల్ తుకారాం సార్ సూచన మేరకు ఈ రోజు కళాశాలలో ఉదయం ప్రార్థన సమయంలో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ ను విద్యార్థుల చేత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ %ణతీ%. రాథోడ్ సురేష్ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ కౌన్సిలర్ జాదవ్ ఉమేశ్ జూలోజి అధ్యాపకుడు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకండి మీ జీవితాన్ని పాడుచేసుకోకండి (%ఖుఎ చీశీ ఎశీ ణతీబస్త్రం్వం ఎశీ ాఉటవ%) అని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు లింగయ్య, ఉమేష్, హరీష్, రమ్య, బండారి గజేందర్, ముత్యం పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ గా కే నాగరాజు బాధ్యతల స్వీకరణ



ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ గా కె.నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొ దట నాగరాజు జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ని కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్ష లు తెలిపారు.ఇదివరకే సిఐగా కొనసాగిన సిహెచ్ కరుణాకర్ రావు భూపాలపల్లి జిల్లా ఘన పూర్ కు సర్కిల్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పట్టణంలో ఉన్న పరిస్థితులు పై ప్రత్యేకంగా సూచనలు ఇ చ్చారు. కె నాగరాజు మెదక్ సిసిఎస్ నుండి ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు.

# ఉపాధ్యాయురాలి ఉదారత

బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రములోని ప్రాథమిక పాఠశాల హనుమాన్ వాడ



ప్రధానోపాధ్యాయురాలు రజని తన ఉధారతను చాటుకొంది.బుధవారం తన కుమారుడైన శ్రీ లలిత్ రాజ్ బొంపల్లి పుట్టిన రోజును పురస్కరించుకుని తాను పనిచేసే హనుమాన్ వాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్లాసులు,ప్లేట్లను తన స్వంత డబ్బులతో ప్రాథమిక పాఠశాల దన్నూర్ బి ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్,కట్ట భూమేష్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రజని బొంల్లి మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చే విద్యార్థులు కడు పేదవారినిఇవ్వడం రిగిందన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు

బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు ప్రజలకు సూచించారు. ముందుగా సిబ్బందితో కలిసి పలు ప్రవాహాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్ళవద్దని తెలిపారు. అలాగే ప్రవాహాల దగ్గరికి ఎవరు వెళ్ళవద్దని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ అవసరం ఉన్న 100కు డయల్ చేయాలని కోరారు. ఏ సహాయమైనా చేయడానికి ఎల్లవేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అంతేకాకుండా పిడుగుల సమయంలో సెల్ ఫోన్లకు దూరంగా ఉండటమే కాకుండా స్విచ్ ఆఫ్ లో ఉంచుకోవాలని హితవు పలికారు. విద్యుత్ తో చాలా జాగ్రత్తగా ఉండాలని, వర్షం సమయంలో ప్రయాణాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.




# పాఠశాలకు బెంచీలు అందజేసిన వీడిసి అధ్యక్షులు పవన్

ఖానాపూర్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి ) ఖానాపూర్ మండలంలోని భావా పూర్ ఆర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కొత్త బెంచ్ లను బావా పూర్ విడిసి అధ్యక్షులు మండలబిజెపి ఉపాధ్యక్షులు ఉప్పాల పవన్ అందజేశారు బెంచీల విలువ 15 వేల రూపాయలు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో బొంగరాల ప్రభాకర్ సంతోష్ రోహన్ శేఖర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు ఉపయోగపరంగా ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేటు నిర్మించాలి

## వామపక్షాల డిమాండ్

ఖానాపూర్ ఆగస్టు13( ప్రజా జ్యోతి )

ఖానాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న ఇన్ గెట్ కోసం 20 ఫీట్లు జాగ వదిలి గోడ నిర్మాణం చేయాలని వామపక్షాల డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,సిపిఐఎం,సిపిఐ బుధవారం ఖానాపూర్ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న దానిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ




సభ్యులు కామ్రేడ్ నందిరామయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్య రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగెల్లి నరసయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి,జిల్లా నాయకులు కే శ్రీనివాస్,చింతకుంట శంకర్,బోసు భూమన్న లు పాల్గొన్నారు. ఖానాపూర్ పట్టణ పెద్దలు సతీష్ రావు దేశ్ పాండే, గంగా రాములు పాల్గొన్నారు. కామ్రేడ్ నందిరామయ్య మాట్లాడుతూ కాంపౌండ్ వాల్ కు అవుట్ గేటుకు 20 ఫీట్ల జాగా వదిలి నిర్మాణం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గత మూడు దశాబ్దాలకు పైగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రావడానికి వీలుగా ఉన్నటువంటి దారిని మూసివేసి ఒక మనిషి నడవడానికి మాత్రమే ఉపయోగపడే గేటు పెట్టడాన్ని వామపక్షాలుగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. 20 ఫీట్లు స్థలం గేటు కోసం వదిలి గేటు నిర్మించి ప్రజలకు సౌకర్యార్థంగా నిర్మాణం చేయాలని ఆర్టీసీ ఆర్ఎం,డీఎంలను డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేటటు వంటి పనులను చేయాలి కానీ ప్రజా సంఘాలు కోరుతున్న ఖానాపూర్ పట్టణ ప్రజలు చెబుతున్న వినకుండా ఏకపక్షంగా వ్యవహరించడాన్ని మేము తీవ్రంగా తప్పుపడుతునా ్నం.వెంటనే అధికారులు ప్రజలకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం..... విప్లవ అభినందనలతో నందిరామయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను కలిసిన ఆదిలాబాద్ ఎంపీ

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 13, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ పార్ల మెంట్ స భ్యులు గోడం నగేష్ బుధవా రం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ ని కలసి 5వ షెడ్యూ ల్ ప్రాంత



పరిపాలన, అభివృ ద్ధి, సంక్షేమ పథకాల అమలు గూర్చి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భమున గవర్నర్ ని ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాం తాలలో పర్యటించాలని కోరా రు. దీనికి గవర్నర్ స్పందించి వ ర్షాకాలం వెల్లిన తరువాత టూ ర్ పెడతానని మాటిచ్చారు. త రువాత గిరిజన ఉద్యోగ సంఘ భాద్యులు గిరిజన ప్రాంత సమ స్యల పై వినతి పత్రం అంద జే శారు.



# జవాడే కృష్ణ జాదవ్ కృష్ణ దొరికాడు

## ఎస్.కె మైక్రో ఫైనాన్స్ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పె ద్ద ఎత్తున మోసం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్

## జిల్లాలో దాదాపు 300 మంది కి ఉద్యోగాల పేరుతో మోసం

## జిల్లా వ్యాప్తంగా 16 కేసులు నమోదు

## నిందితుని వద్దనుండి 9 లక్షల నగదు,10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

## ఐదు మొబైల్ ఫోన్లు, ఒక ఖరీ దైన వాచ్, రెండు కార్లు స్వాధీ నం

## బాగస్తులుఐదుగురు అరెస్టు

## ఎన్ ఆర్ఐ అంటూ, సామాజిక సేవ పేరుతో ప్రముఖులతో పరి చయాలు చేసుకొని వందల మందిని బురిడీ కొట్టించిన నిం దితుడు

## చాకచక్యంగా పట్టుకున్న ఆది లాబాద్ జిల్లా పోలీసులు

## విలేకరుల సమావేశంలో వివ రాలను వెల్లడించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 13, (ప్రజా జ్యోతి)

జిల్లాలో సంచలనం సృష్టించిన మైక్రో ఫైనాన్స్ వ్యాపారి ఎట్టకే లకు పోలీసులకు చిక్కాడు. ఉద్యోగాలు ఇప్పిస్తానని వం దలాది మంది వద్ద వేలాది రూ పాయలు వసూలు చేసి పరా రిలో ఉన్న కేటుగాడు కటకటా ల పాలయ్యాడు. నిరుద్యోగుల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసి పరారయ్యాడు. ఈ నేపథ్యం లో ఉద్యోగాలు వస్తాయని ఆశ చూసినా నిరుద్యోగులు కార్యా లయం బోరు తిప్పేయడంతో ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. నిందితుడు నె లరోజుల క్రితం నిరుద్యోగుల నుండి కోట్ల రూపాయలు వ సూలు చేసి పరారైనప్పటికీ ఎ ట్టకేలకు పోలీసులు పట్టుకు న్నారు.

నిందితుని వివరాలు

జవాడే కృష్ణ ఏ జాదవ్ కృష్ణ (38) %ం/శీ% శేషారావు, సోనా యి కాంప్లెక్స్, బారామతి, పూ నా, మహారాష్ట్ర.

పుట్టిన స్థలం : శంకర్ గూడ గ్రామం, ఇంద్రవెల్లి మండలం.

వివరాలు ఇలా ఉన్నాయి




మైక్రో ఫైనాన్స్ లో, ప్రభుత్వ ఆసుపత్రులలో, అంగన్వాడీల లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వందల మందిని మోసం చేసిన ప్రధాన నిందితుడు జవాడే కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియ జే శారు. బుధవారం స్థానిక పోలీ సు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమా వేశ మందిరం లో ఏర్పాటు చే సిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలను వెల్లడిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన వ్యక్తులను ఎం తటి వారినైనా ఉపేక్షించేది లే దని, ప్రతి ఒక్కరూ చట్టప్రకారం శిక్ష అర్హులని, అమాయక సా ధారణ ప్రజలను బురిడీ కొట్టిం చి ఉద్యోగాలు ఇస్తానంటూ డ బ్బులు వసూలు చేసి, జల్సాల కు తిరుగుతూ ఖర్చు చేసి, సా మాజిక సేవ పేరుతో ప్రముఖు ల పరిచయాలతో ప్రచారం చే సుకుని, ఉద్యోగాలు ఇప్పిస్తా నంటూ ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 300 మందిని మోసం చేసిన జవాడే కృష్ణను అరెస్టు చేయడం జరిగిందని, ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు.

నిందితునిపై ఆదిలాబాద్ జిల్లా లో దాదాపు 16 కేసులు నమో దు అయ్యాయని,ఉట్నూర్ లో - 3, ఇంద్రవెల్లిలో - 3,నార్నూర్లో - 2,మావల లో - 3, ఆదిలా బా ద్ వన్ టౌన్ లో - 2, జైనథ్ లో - 3, చొప్పున దాదాపు 16 కేసు లు నమోదు అయిన విషయా న్ని ఎస్పీ తెలియజేశారు. 2024 సంవత్సరం డిసెంబర్ లో ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో, ఉ ట్నూరులో ఎన్నారై అంటూ ఎ స్కే మైక్రో ఫైనాన్స్ పేరుతో కా ర్యాలయాలను ప్రముఖులతో ప్రారంభించి తన నేర పద్ధతిని ప్రారంభించాడు. మైక్రో ఫైనాన్స్ లో ఉద్యోగాలు ఇప్పిస్తాను అ ని జిల్లావ్యాప్తంగా రెండు కా ర్యాలయాలు తెరిచి దాదాపు 300 మంది వద్ద 20 వేల రూ పాయల మెంబర్షిప్ తీసుకుని ఉద్యోగాలు కల్పించడం జరు గుతుందని చెప్పి నమ్మించి మోసం చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుప త్రుల లో స్టాఫ్ నర్స్, ఏఎన్ ఎం, అంగన్వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానని కొంతమంది వద్ద డబ్బులను తీసుకోవడం చేసి మోసం చేశాడని తెలిపారు. మొదటగా ఈ రెండు కార్యాల యాల్లో ఐదుగురు ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం వారి ద్వారా నగదు రూపంలో ఒక్కొ క్కరి వద్ద 20 వేల రూపాయల ను తీసుకొని దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 లక్షలు అదే వి ధంగా ప్రభుత్వ సంస్థలలో ఉ ద్యోగాల పేరుతో 15 లక్షలు వ సూలు చేసి మొత్తం 69 లక్షల రూపాయలు ఇప్పటివరకు జ రిగిన వసూలు చేసినట్టు విచా రణలో తేలిందని తెలిపారు. ఈ డబ్బు అంతా భవిష్యత్తు లో దొరకకుండా నగదు రూ పంలో స్వీకరించడం జరిగింద ని తెలిపారు. డిసెంబర్ నుండి ఆరు నెలల పాటు ఈ కార్యక్ర మాలు చేసి ఉద్యోగాలు ఇవ్వ కపోవడంతో బాధితులు తర చూ అడుగుతూ ఉండడంతో జులై నెల మొదటి వారంలో త న సొంత గ్రామం శంకర్ గుడా లో తొమ్మిది లక్షల నగదు, మూడు లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు దాచి, 15 లక్షల నగదు తో పారిపోవ డం జరిగిందని ఎస్పీ వివరిం చారు.



అప్పటినుండి జిల్లా పో లీస్ యంత్రాంగం అతనిని అ న్వేషిస్తూ బుధవారం పట్టుకోవ డం జరిగిందని తెలిపారు.

ఇతని వద్ద నుండి దాదాపు తొమ్మిది లక్షల నగదు స్వాధీ నం చేసుకోవడం జరిగిందని, 5.5 తులాల ఉంగరాలు, 1.2 తులాల బంగారు కాయిన్స్,4 తులాల బంగారు చైన్ (3 చై న్లు) . మొత్తం 10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీ నం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజల దగ్గర దోచు కున్న డబ్బులతో బంగారు ఆ భరణాలు, కారు కొన్నట్లు తెలి పారు.ప్రజల వద్ద నుండి విడత లవారీగా మోసం చేసి తీసుకు న్న డబ్బులలో ఆరు లక్షలు ఆ దిలాబాద్ లో ఒక ప్రైవేటు హో టల్ యజమానికి,ఆరు లక్షల నాగపూర్ లో గల భవన య జమానికి, 3.5 లక్షలు ఆది లా బాద్ ఉట్నూర్ కార్యాలయాల కు. 2.1 లక్షలు తమ్ముని అవ సరాల నిమిత్తం,మిగిలినవి జ ల్సాలకు, తప్పించు కోవడాని కి ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. తమ్ముడు జవాడే గోపాల్ ను కూడా అరెస్టు చే యడం జరిగిందని తెలిపారు.

### మిగిలిన ఐదుగురు ఏజెంట్ల వివరాలు

ఆత్రం నారాయణ(అరెస్టు), డాకురే శత్రుఘన్(అరెస్టు), మధ్యవర్ ఆదినాథ్(అరెస్టు), ఆత్రం రాహుల్(పరారీ), మిశ్రమ ప్రహల్లాద్(పరారీ) లో ఉన్నట్లు చెప్పారు.ముఖ్యంగా ఎన్నారై పేరుతో, వవసామా జిక సేవ చేస్తానంటూ భారీ ఎ త్తున ప్రజలను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న నిం దితున్ని జిల్లా పోలీసులు పట్టు కుని అరెస్టు చేయడం జరిగిం దని తెలిపారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఉ ట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఐటీ కోర్ ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా గోడును వినండి

-ఇంకెన్నాళ్లు మా ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం

-ఉన్నత చదువుల కోసం దూరాభారం దుస్థితి ఎన్నాళ్లు

-మా జిల్లా ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రం

-మా గోస గోడు పట్టించుకునే నాథుడే లేకపాయే

-ప్రజా ప్రభుత్వమా? అదిలాబాద్ అర్ధనాదం ఆవేదన ఆలకించండి

-విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయండి

-ఆదిలాబాద్ ప్రజలకు న్యాయం చేయండి పుణ్యం కట్టుకోండి

-ఆదిలాబాద్ అభివృద్ధికి ఆమడ దూరం కేరాఫ్ అడ్రస్ గా ఉండాలా?

-వెనుకబాటుతనంతో మా బతుకులు వెతలు

-జిల్లా మానవ హక్కుల సంఘం వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్

**బోథ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

నేరడిగొండ మండల కేంద్రంలో బుధవారం అదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని జిల్లా హక్కుల సంఘం వైస్



చైర్మన్ రాథోడ్ సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా నేరడిగొండ ఎమ్మార్వో కు వర్సిటీ ఆవశ్యకతపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాథోడ్ సందీప్ మాట్లాడుతూమా అదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడం వలన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక, భద్రతా, వసతి సమస్యలను ఎదుర్కొంటున్నారు. పలువురు విద్యార్థులు చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే నాణ్యమైన విద్య అందించబడటమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల చైర్మన్ నర్సింగ్ దాస్, వైస్ చైర్మన్ సతీష్, కోఆర్డినేటర్ కృష్ణ, సాబ్లే సంతోష్ సింగ్ , వినీష్, ప్రశాంత్, %జీ%. రాజు, కృష్ణ, సతీష్, మహేందర్, మైపాల్, రాజు, పవన్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



**ఇచ్చోడ, ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)**

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం 20 వేలు ఇ వ్వాలని సిఐటియు జిల్లా అ ధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాం డ్ చేశారు. బుధవారం ఇచ్చోడ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు ఇ చ్చోడ మండల మహాసభలు స్థానిక వ్యవసాయ మార్కెట్ ఇచ్చోడ రైతు వేదికలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా బొజ్జ ఆశన్న పాల్గొని మాట్లాడుతూ తెలం గాణ గ్రామ పంచాయతీ యూ నియన్, ఉట్నూర్ మండల మ హాసభలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయా లని, కనీస వేతనం 26వేల రూ పాయలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఈ సందర్భంగా ఇచ్చో డ మండల నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఆరెపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి సుంచు రవి, కోశాధికారిగా మ ల్లేష్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక రాము,బొల్లి వర్ణ, నంది లక్ష్మ ణ్, సహాయ కార్యదర్శులుగా శివ బాబు, సంతోష్, బి.రజిని కాంత్, కమిటీ సభ్యులుగా గం గయ్య, లక్ష్మన్న, సుధాకర్, అ వినాష్, పోశెట్టి, సూర్యకాంత్, దుబ్బాక ఆశన్న, 20మంది నూతన కమిటీని ప్రక టించా రు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల నాయకులు అంజ య్య, దుబ్బాక రామక్క, కిర ణ్, సూర్యం, ఆశన్న, తదితరు లు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని శ్రీహరి రావుకు వినతి పత్రం

**లక్ష్మణచాంద, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని బుధవారం రోజున డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావుకు లక్ష్మణచాంద గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. గత 50 సంవత్సరాల నుండి మాదిగ మాల సామాజిక వర్గాల అభివృద్ధి కోసం నిర్మించిన దుకాణ సముదాయం, హరిజనవాడ పాఠశాల భవనాలను అనుమతులు లేకుండా అక్రమంగా కూల్చివేసిన స్థలంలో మాల సామాజిక వర్గం వారు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలు నిలిపివేయాలని ఎంపీవో అమీర్ ఖాన్ కు పలుమార్లు విన్నవించిన అటువైపు చూడకుండా అక్రమ కట్టడాలను నిలిపివేయకుండా సామాజిక వర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయని శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ఉన్నాయని తక్షణమే ఆ కట్టడాలను నిలిపివేసి ఆ స్థలాన్ని ఇరువర్గాలకు సమానంగా పంచాలని లేనిపక్షంలో ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని గ్రామ అభివృద్ధికి ఆ స్థలం ఉపయోగపడేలా చూడాలని వారు కోరారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎంపీ ఓ అమీర్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్లాల రాజేశ్వర్, గ్రామ మాజీ సర్పంచులు అట్ల రాంరెడ్డి, బిట్లింగు నారాయణ, మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, సిరిపురం నాగేష్, బిరుకుల నరసయ్య, సిగ్రలింగన్న, గడ్ చాంద మహిపాల్, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన

### విద్యార్థులతో కలసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 13, (ప్రజా జ్యోతి)**





మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి దశముక్తి భారత్ అభియాన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి దానికోసం కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపు నిచ్చారు. బుధవారం మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించే లక్ష్యంతో నషా ముక్త భారత్ అభియాన్ కింద అవ గాహన కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రి యదర్శి ని స్టేడియం స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పా ల్గొని విద్యార్థులతో కలిసిమాద కద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశా రు. అనంతరం ఆయన మాట్లా డుతూ, యువత మాదక ద్ర వ్యాలకు



దూరంగా ఉండాలని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దీక్షతో ముందుకెళ్లాలని" పిలు పుని చ్చారు.

**మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ**

నేను మాదక ద్రవ్యాల పై జరు గుతున్న పోరాటంలో క్రియాశీ ల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుం డా ఉండడానికి కృషి చేస్తాన ని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబం ధిత అధికారులకు తెలియ జే స్తానని, నేను డ్రగ్స్ రహిత స మాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు.మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజం అంతటా చైతన్యం పెంపొందిం చాలన్నదే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ధికారి నరేందర్ రాథోడ్,డివై ఎస్ ఓ శ్రీనివాస్, డి ఐ ఈ ఓ గణేష్, మలేరియా అధికారి, వి ద్యార్థులు పాల్గొన్నారు.

## రాధా మనోహర్ దాస్ ను కలిసిన విశ్వహిందూ మండల ప్రముఖ్ గంగాధర్



**లక్ష్మణ చాంద, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**

స్వప్న రెడ్డి డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రతాల గుడి ప్రాంగణంలోని వేణుగోపాలస్వామి ఆలయ సమీపంలో రానున్న శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో శ్రీకృష్ణుని, రాముని ప్రవచనాలు నిర్వహిస్తున్న హిందూ సేన వ్యవస్థాపకుడు రాధా మనోహర్ దాస్ ను లక్ష్మణ చాంద కు చెందిన విశ్వహిందు బజరంగ్ దళ్ మండల ప్రముఖ్ ఎల్లేశ్వర్ కవిత గంగాధర్ లు కలిసి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు టై,బెల్ట్,ఐడి కార్డు లు పంపిణీ

**జైపూర్: ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)**




తండ్రి జ్ఞాపకార్థం సందర్భంగా తన కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టైప్ బెల్ట్ ఐడి కార్డులు పంపిణీ చేశారు,జైపూర్ మండలం రామారావు పేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నామాల వెంకన్న 13వ వర్ధంతి సందర్భంగా టై,బెల్ట్స్,ఐడెంటి కార్డ్స్,విద్యార్థిని, విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు అందించారు.నామాల వెంకన్న కుమారులైన నామాల సత్యవతి తిరుపతి,జ్యోతి రవి,మాధురి శ్రీనివాస్ విద్యార్థిని,విద్యార్థులకు టై, బెల్ట్,ఐడికార్డ్స్ వారి నాన్న జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా నామాల తిరుపతి మాట్లాడుతూ..మన ప్రభుత్వ పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థిని,విద్యార్థులను ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా తయారుచేసి పోటీ పరీక్షల్లో ప్రైవేటు పాఠశాల విద్యార్థులపై నెగ్గే విధంగా తయారు చేయాలని అన్నారు.మా వంతుగా ప్రభుత్వ పాఠశాలకు ఏ అవసరమొచ్చిన సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు నామాల సత్యవతి తిరుపతి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్ విజయ,యూత్ సభ్యులు శ్రీకాంత్, రాజకుమార్,శ్యామ్ కుమార్, శ్రీకర్,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్

**అత్యవసరమైతే తప్ప**

**ప్రజలు బయటికి రావద్దు**

**అత్యవసర సమయాల్లో డయాల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలి**

**పోలీస్ కమీషనర్ అంబర్**

**కిషోర్ ఝూ ఐపిఎస్**

**మంచిర్యాల, 13,ఆగస్టు (ప్రజా జ్యోతి ):**

రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవస రమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు సహాయం పొందాలన్నారు.అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరిం చాల్సిందిగా సిపి విజ్ఞప్తి చేశారు.

**భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.....**

రాగల 72 గంటల్లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత, ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివే యడం జరిగిందని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదృతంగా ప్రవహిస్తున్నవాగులు,కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదని చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాద న్నారు. అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటకు రావాలని, స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా, ఉదృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుందని ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, వాహనదారులు ప్రయాణించే టప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని, వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని కావున జాగ్రత్తగా,నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్న ప్పుడు వాహానాలతో దాటడానికి సాహసం చేయరాదని సూచించారు.

# జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకున్నారు





**మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్ బుధవారం తమ స్వగృహంపై జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకున్నారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ఆపరేషన్ సిందుర్ తో ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పి దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత నరేంద్ర మోడీ దన్నారు.కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రతి గల్లీలో ప్రతి వీధిలో కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పనిచేయాలని, రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడేందుకు అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరు పార్టీ విధానాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు . పేద ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కూడా వివరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

# ఆపద వస్తే అండగా ఉంటాం. .

**. శభాష్ తాండూర్ పోలీస్. . . ఆపద అంటే తాము అండగా ఉంటామని ముందుంటున్నారు పోలీసులు.. ఎక్కడ ఎవరికి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించేందుకు చొరవ చూపుతున్నారు.. ఎవరికి ఇబ్బంది వచ్చినా తమకు సమాచారం ఇస్తే మీ వెంట ఉంటామని చెప్పడమే కాదు.. చేసి చూపుతున్నారు ఖాకీలు...**

**తాండూర్ ఆగస్టు 13( ప్రజా జ్యోతి)**







మంచిర్యాల జిల్లా తాండూరు ఎస్ఐ కిరణ్ కుమార్ సాహసం చేసి మరీ ఓ గర్భిణీని వాగు దాటించి శభాష్ అనిపించుకున్నారు... వాగు దాటేందుకు గర్భిణీ ఇబ్బందులు పడుతుండటంతో పోలీసులు ఆమెను వాగు దాటించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం నర్సాపూర్ గ్రామంలో వరద తీవ్రంగా ఉండడంతో గ్రామానికి చెందిన గర్భిణీ కొడిపె యమున (28)ను, ఆమె కుటుంబ సభ్యులు వాగు దాటించే ప్రయత్నాలు చేశారు. ఇబ్బందులు ఎదురుకావడంతో పోలీసులు తాడు సాయంతో వాగు దాటించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, మాదరం ఎస్సై సౌజన్య పోలీసు సిబ్బంది కలిసి తాడు సాయంతో వాగు దాటి వెళ్లి గర్భిణీని సురక్షితంగా దాటించారు. 108లో ఆసుపత్రికి తరలించారు. ఆమెకు బాబు పుట్టినట్లు 108 సిబ్బంది అన్నం తిరుపతి, శివ వెల్లడించారు. ఎంతో సాహసం చేసి గర్భిణీని వాగు దాటించిన ఎస్ ఐ కిరణ్కుమార్,మాదరం ఎస్సై సౌజన్య, ను తాండూరు సీఐ దేవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్, తహసీల్దార్ జ్యోష్ణ తదితరులు అభినందించారు.

# రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలి

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో మోడీ, ట్రంప్ ల దిష్టి బొమ్మల దహనం




**మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న పబ్లిక్ సెక్టర్ కంపెనీలను ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ. నాలుగు లేబర్ కోడ్ లతో కార్మిక హక్కులను కాలరాస్తున్న. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ ముందు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్. కే. ఎం) ఆధ్వర్యంలో బుధవారం నరేంద్ర మోడీ, ట్రంష్ ల దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానే ష్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి లు పాల్గొని మాట్లాడుతూ, దేశ సార్వ బౌ మాధికారాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వద్ద తాకట్టు పెట్టేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తే దేశం బగ్గున మండుతుందన్నారు . ఇప్పటివరకు జరిగిన స్వేచ్ఛ వాణిజ్య చర్చలను పార్లమెంటులో సమీక్షించాలని రైతుల, కార్మికుల హక్కులను కాపాడాలని భారతదేశం ప్రత్యక్ష, పరోక్షంగా రష్యా నుంఛి చమురు దిగుమతి చేసుకుంటున్నాందు కు ప్రతి స్పందనగా భారతదేశం నుంఛి దిగుమతులపై అమెరికా అదనంగా 25 శాతం సుంకం విధించిందన్నారు . తాజా ఉత్తర్వులతో సుంకాలను 50 శాతానికి చేరుకుం టుందని, ఇంత పెద్ద మొత్తంలో సుంకాన్ని విధించడం ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేదని వివరించారు. సుంకాలను పెంచడం ప్రపంచంలోని ప్రాముఖ సామ్రాజ్యవాద దేశముగా ఉన్న భారత ప్రజలపై ఆర్థిక ఆంక్షలుగా భావిస్తుందని రష్యా నుంఛి భారత దేశం చమురు దిగుమతి 1.30 లక్షల మిలియన్ యూరోలు కాగా. ఇది చైనా దేశం రష్యన్ నుంచి దిగుమతి కంటే 1.90 లక్షల మిలియన్ యూరోలు తక్కువని అయిన ప్పటికీ చైనాపై అమెరికా సుంకాలు కేవలం 30 శాతం మాత్రమే ఉన్నాయని భారత దేశంలో 50 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయం ద్వారా జీవనోపాధి పొందుతున్నారని. దేశంలో వ్యవసాయంపై ఆధారపడిన శ్రామిక శక్తి 48 శాతం ఉండగా. అమెరికాలో ఇది కేవలం 2-6 శాతం మాత్రమేనని అమెరికా ఒత్తిడికి లొంగి పోవద్దని. ఇండో యు కే ఎఫ్ టి ఎసి ఈ టి ఎతో సహా ఎఫ్ టి ఎల పై ఇప్పటివరకు జరిగిన చర్చలను పార్లమెంటరీ సమీక్ష చేయాలని. రైతుల, కార్మికుల హక్కులను కాపాడాలని, భారత ఆర్థిక వ్యవస్థపై విధించిన ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకంగా రైతులు. కార్మికులు. ప్రజలు దేశవ్యాప్తంగా తిరుగుబాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, రత్నం తిరుపతి. మల్లన్న. కొండు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అష్టదిగ్బంధంలో తాండూరు గ్రామం. . .

## తాండూర్ లో వర్ష బీభత్సం.,,,,పలు గ్రామాల్లో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు. . . . వర్షపు నీళ్లతో నిండిపోయిన రైల్వే అండర్ బ్రిడ్జిలు రాకపోకలకు అంతరాయం. . . . అండర్ బ్రిడ్జిల బదులు ఫ్లైఓవర్ ఉంటే బాగుండు అనుకుంటున్న ప్రజలు

**తాండూర్ ఆగస్టు 13( ప్రజా జ్యోతి)**


తాండూర్ మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరి స్థానికులను అతలాకుతల%శీ% చేసింది. బోయపల్లి ఎస్సీ కాలనీలో వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో అక్కడి కాలనీవాసులు ఇంట్లో నుంచి బయటకు రావడం జరిగింది. స్థానికులు అధికారులకు సమాచారాన్ని అందించడంతో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు వెంటనే మూడు జేసిబిలను పిలిపించి స్థానికుల సహాయంతో వర్షపు నీటిని తొలగించే ప్రయత్నం చేశారు అలాగే కొత్తపల్లి, గోపాల్ నగరం ,పెగడపల్లి గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. కిష్టంపేటలో మల్లేశంకరమ్మ అచ్చులాపూర్ లో గట్టు నానయ్య పొట్లపల్లి రాజయ్య ఇళ్లలోకి వర్షపు నీరు చేరగా ముని రాతి యాదగిరి ఇల్లు పాక్షికంగా కూలి పోయింది .అదేవిధంగా శనివారపు అంగడి బజారు పెట్రోల్ బంక్ రేచీని రైల్వే స్టేషన్ బోయపల్లి బోర్డు మూడు అండర్ బ్రిడ్జిలలో వరద నీరు భారీగా చేరడంతో సుమారు 15 గ్రామాలకు పైగా రాకపోకులకు తీవ్ర



అంతరాయం ఏర్పడింది. తాండూర్ గ్రామ ప్రజలు ఎటు వెళ్లకుండా అష్టదిగ్బంధంలో ఉండిపోయారు ,జలమయమైన ప్రాంతాలను ఎమ్మార్వో జోష్ణ సీఐ దేవయ్య ఎంపిడిఓ శ్రీనివాస్



తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి ,రెవెన్యూ ,పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజాప్రతినిధులు వెళ్లి పరిశీలించడం జరిగింది.



# పాలగోరి గూడెం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం**

**జన్నారం,ఆగస్టు13(ప్రజాజ్యోతి)**




పాలగోరి గూడెం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని బుధవారం రోజున ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు.కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం ప్రజలకు 112 సర్వే నెంబర్ లో హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు వారి గుడిసెలను తొలగించారు, కాబట్టి ఆ గ్రామ ప్రజలకు హద్దులు గీసి పక్క ఇల్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే చొరవ చూపించాలని కోరారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ త్వరలో పై అధికారులతో మాట్లాడి పాలగోరీల గూడానికి సంబంధించిన ఆదివాసీల కాలనీ నిర్మాణానికై చర్చించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జన్నారం మండల నాయకులు పాల్గొన్నారు

# ఆపదలో ప్రజలుంటే నేనొస్తా:ఎస్సై

## ప్రజలకు పోలీసులు అండ: తిర్యాణి ఎస్సై శ్రీకాంత్

**ఆసిఫాబాద్: (ప్రజాజ్యోతి) ఆగస్టు13**

ఆసిఫాబాద్: సామాన్యంగా పోలీసులు అంటే అందరికి భయం భక్తితో కూడిన సామాన్య జనులు పోలీసులు అంటే జంకుతారని తెలిసిందే. కొన్ని సందర్భాల్లో వారు చేసే పనులు మాత్రం ప్రజల్లో ప్రేమాను భావాలు ఆకట్టుకుంటన్నాయి..నిత్యం కేసులతో ఇతర పోలీసు డ్యూటీతో బిజీబిజీగా ఉండే ఎస్సై..తిర్యాణి మండలంలో గత రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని జనజీవనం స్తంభించిపోయింది. మండలంలో వాగులు ఉప్పొంగడంతో తిర్యాణి ఎస్సై శ్రీకాంత్ ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమయ్యే చర్యల కోసం తెలుసుకొని తానే స్వయంగా సమీప గ్రామాలను సందర్శిస్తూ రక్షణ చర్యలను చేపడుతున్నారు.



ఈ సమయంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ సూచిక మేరకు జిల్లా,మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాసులకు సూచించారు. మండలంలో ఎవరు కూడా జలపాతాలు వాగులు ఉప్పొంగే డ్యామ్ల వద్దకు వెళ్ళకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది రాథోడ్ శ్రీనివాస్, గన్మెన్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఆపదలో ప్రజలుంటే నేనొస్తా అనే రీతిలో ఎస్సై మానవత్వాన్ని చాటుతున్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**లక్షెట్టిపేట ఆగస్టు 13, ప్రజాజ్యోతి :**



వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్లకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని, జిల్లాలో వరద, ఘటనల సమాచారం ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందించాలని తెలిపారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 13, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లంలో ఎమ్మెల్యే కమలాకర్ తో కలిసి లోతట్టు ప్రాంతాలు, ప్రాణహిత పరివాహక ప్రాంతాలను సందర్శించిన తాసిల్దార్ రహీముద్దీన్, అనంతరం తాసిల్దార్ రహీముద్దీన్ మాట్లాడు తూ! రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న సంద ర్భంలో సిర్పూర్(టి) మండ లప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని అన్నారు.గ్రామ ప్రాంతాల ప్రజలు, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బ్రిడ్జిలను దాటే ప్రయత్నం చేయవద్దనీ అన్నారు. అత్యవసరమైతే ప్రజలు బయటికి రావద్దని,అధికా రులను సహకరించాలని అన్నారు.ఎమ్మెల్యే కమలాకర్ మాట్లాడుతూ! అత్యవసర మైతే డయల్ 100 ఫిర్యాదు చేయాలని అన్నారు.రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున సిర్పూర్ (టి) మండలంలో లోతట్టు ప్రాంతాలలో మరియు ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగాఉండాలనిజలాశయాలుచెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని దగ్గరికి వెళ్లకూ డదని అన్నారు.



# మంచిర్యాల జిల్లాలోని ప్రీ మెట్రిక్ అండ్ పో స్టుమెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు పెండింగ్ వేతనాలు వేతనాలను చెల్లించాలి

## షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ కు ఐఎఫ్టియు వినతి పత్రం

**మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మంచిర్యాల జిల్లాలోని ప్రీ మెట్రిక్ అండ్ పో స్టుమెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు పెండింగ్ వేతనాలు వేతనాలను చెల్లించాలని హైదరాబాదులోని దామోదర సంజీవయ్య( డిఎస్ఎస్) సంక్షేమ భవన్ లో ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ క్షితిజ,ఐఎ ఎస్ కు అలాగే డిప్యూటీ డైరెక్టర్ ఉషారాణి లను బుధవారం కలిసి ఐఎఫ్టియు ఆధ్వర్యం లో వినతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా డి. బ్రహ్మానందం ( ఐఎఫ్టియు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని ప్రీ మెట్రిక్ అండ్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడు నెలలుగా వేతనాలు చెల్లించలేదని, పెండింగ్ లో ఉన్న ఏడు నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని, హెడ్ ఆఫ్ అకౌంట్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. గత ఏడు నెలలుగా అధికారులు ప్రీ మెట్రిక్అండ్ పోస్టుమెట్రిక్ హాస్టల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ వర్కర్స్ పట్ల కనీసం కనికరం చూపెట్టకుండా పనులు చేయించుకుంటున్నారని, ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకుంటే వర్కర్స్ ఏమి తిని పనిచేయాలో అధికారులు ఆలోచించాలన్నారు . ప్రస్తుతం కుటుంబానికి ప్రతినెల 20 వేల రూపాయలు లేనిది కుటుంబం గడిచే పరిస్థితి లేదని, వచ్చే 10 వేలు,15 వేల రూపాయల తో కుటుంబాలను పోషించుకుంటున్నారని, అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లించకపోవడంతో అప్పుల పాలు కావలసి వస్తుంద న్నారు పాల బిల్లు, ఇంటికి రాయి, ప్రయాణ చార్జీలు, కరెంటు బిల్లు, హాస్పిటల్ ఖర్చులు, పిల్లల చదువులు,అనేక రకాల ఖర్చులతో సతమతమవుతున్నకార్మికులు ఆర్థిక పరిస్థితులు తట్టుకోలేక అల్లాడిపోతున్నారని, ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో పనిచేసే వర్కర్స్ కు ప్రతినెల వేతనాలు చెల్లించాలని కోరారు . లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని, అవసరమైతే సమ్మె కూడా చేస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంపత్, రాజేష్, సంజయ్, రాజేశ్వరి, మల్లేశ్వరి, సునీత, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలను ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి..

**మందమర్రి , ఆగస్టు 13(ప్రజాజ్యోతి):**



మందమర్రి పట్టణంలో కార్మెల్ డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. కార్మెల్ అకాడమీ ఆధ్వర్యంలో స్కౌట్ విద్యార్థులచే గౌరవ మర్యాదలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి కళాశాలను ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కార్మెల్ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ గత 63 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. పిల్లలకు మంచి విద్యతో పాటు మంచి క్రమశిక్షణను అందిస్తూ కార్మెల్ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నడుస్తున్నాయి అని అన్నారు. ఈ ప్రాంతంలో డిగ్రీ కాలేజీ కొరత ఉందని ఇక్కడ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మరో ప్రాంతానికి వెళ్లి ఖరీదైన విద్యను అభ్యసించడం కంటే నామమాత్రపు ఖర్చులతో నాణ్యమైన విద్యను కార్మెల్ ఇన్స్టిట్యూషన్స్ అందిస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ ప్రాంత పిల్లలు భవిష్యత్తు కోసం ఎంతో గొప్ప ఆలోచన చేసి ఎంతో ఖర్చుతో కూడుకున్న నిర్మాణం చేపట్టి ప్రజలకు విద్యను అందిస్తున్న కార్మెల్ ఇన్స్టిట్యూషన్స్ సిబ్బందిని అభినందించారు ప్రభుత్వ పరంగా అన్నివిధాలా అండగా ఉంటామని అన్నారు. ఇక్కడి నుండి చాలామంది ప్రపంచ దేశాలలో స్థిరపడిన వ్యక్తులు ఉన్నత స్థాయిలో ఉన్నారు అంటే అది కార్మెల్ ఇన్స్టిట్యూషన్స్ ఘనత అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు చదువు మాత్రమే మన తలరాత మారుస్తుందని నమ్మి సేవా భావంతో సిద్ధాంతానికి అనుగుణంగా కార్మెల్ ఇన్స్టిట్యూషన్స్ నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెను వెంటనే రాష్ట్రంలో విద్యాశాఖలో పదివేల కొలువులను అందించి విద్య వ్యవస్థ అభివృద్ధిలో మార్పులు తెచ్చామని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోనీ సోమనపల్లిలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నట్లు పనులు ప్రారంభమైనట్లు ఆనందం వ్యక్తం చేశారు. 42% బీసీ రిజర్వేషన్ కు సంబంధించిన ఆమోదం కోసం అన్ని విధాలుగా ముందు పడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని, కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని అన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసం మాత్రమే కెసిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. అంబేద్కర్ గారి ఆలోచనతో కాక వెంకటస్వామి అధ్వర్యంలో ప్రారంభించిన తమ అంబేద్కర్ కాలేజీలో ప్రస్తుతం 5000 మంది విద్యార్థులు ఉన్నారని కేజీ టు పీజీ విద్యను అందిస్తున్నట్లు లా కాలేజ్ ఎంబీఏ విద్యను ఇవ్వడం జరిగిందని అన్నారు. తమ కళాశాల దేశంలో నాలుగో స్థానంలో ఉన్నట్టు నిరుపేదలకు విద్యను అందిస్తున్నట్టు ఇండియా టుడే నివేదికలు తెలిపాయని అన్నారు. తమ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు రాష్ట్రంలో రెండు నాలుగు ఐదు ఆరు స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఆ కాలేజీలో విద్య కోసం డొనేషన్లు ఫీజులు లాంటివి ఏమీ లేవని కౌన్సిలింగ్ ఆధారంగా సీట్స్ కేటాయిస్తున్నట్లు చెప్పారు. అక్కడ 280 మంది ఫ్యాకల్టీ సిబ్బంది ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, హైదరాబాద్ ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల అంటోనీ, అదిలాబాద్ బిషప్ ప్రిన్స్ ఆంథోనీ, బిషప్ జోసెఫ్ కున్నాథ్, కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ రెక్స్ ఫాదర్ జీజో, ఫాదర్స్ సాఫిన్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు.. జిల్లా కేంద్రం అతలాకుతలం

## రానున్న మూడు రోజులు భారీ వర్షాలు!

## పలు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**(ప్రజాజ్యోతి) ఆసిఫాబాద్: ఆగస్టు 13**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎడతెరపి వర్షంతో అతలాకుతలమైంది. పలు మండలాల లోతట్టు ప్రాంతాలు జలదిగ్భందం కావడంతో జనజీవనానికి ఇబ్బందులు, ఆటంకాలు ఏర్పడ్డాయి. బిక్కుబిక్కుమంటూ ఇళ్లలోకే పరిమితం అయిన వాసులు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు జిల్లాలో సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. వచ్చే మరో మూడు రోజులు సైతం రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ, మధ్య వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం శుక్రవారం నాటికి మరింత బలపడ నున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోనట్లు తెలుస్తుంది. జిల్లాల్లో బుధవారం నమోదైన వర్షపాతం జైనూర్: 71.8,సిర్పూర్ యూ: 61.2,లింగపూర్: 52.6,తిర్యాణి: 179.8,రెబ్బెన: 219.2,ఆసిఫాబాద్: 115.0,కెరమెరి: 86.8,వాంకిడి: 80.6,కాగజ్ నగర్: 133.6,సిర్పూర్ టి: 74.4,కౌటాల: 112.0,చింతలమానేపల్లి: 72.2,బెజ్జూర్: 58.4,పెంచికల్పేట్: 80.0,దహేగం: 119.2.మొత్తం: 101.1



వర్షపాతం నమోదైంది. ఉమ్మడి ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్,మంచిర్యాల,ఇతర.జిల్లాలలకు ఎల్లో అలర్ట్ జారీ అయ్యాయి.భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. జిల్లాలోని నదులు, వాగులు ఉధృతంగా ప్రవహించే నేపథ్యంలో ప్రజలు వాటిని దాటే ప్రయత్నం చేయకూడదని, పోలీసు శాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాణహిత నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నదులు, వాగుల ప్రవాహాన్ని చూసేందుకు వెళ్లకూడదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్ళకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు. తక్షణ సహాయం, పునరావాస కేంద్రాల సమాచారం ఇతర వివరాల కొరకు 100, జిల్లా ప్రజల సహాయార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం. సంప్రదించాలని, 24 గంటలు తక్షణ సహాయం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

### భారీ వర్షాలతో జనజీవనం అంధకారం

జిల్లాలో ఎడతెరపి కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అంధకారంగా మారింది. ఆసిఫాబాద్ పట్టణంలోని మజీద్వాడ ప్రాంతంలో గోడ కూలిన ఘటనను ఎమ్మార్వో రియాజ్ అలీ , మున్సిపల్ కమిషనర్ గజానంద్ కలిసి పరిశీలించారు. మజీద్వాడలో కూలీగా పనిచేస్తున్న ముత్తహీర్ షా ఇంటి ప్రహరీ గోడ కూలిపోవడంతో పాటు, సెప్టిక్ ట్యాంక్ వర్షపు నీటితో కొట్టుకుపోయింది. ప్రమాదం దృష్ట్యా అధికారులు ఆయనను ఇల్లు ఖాళీ చేయాలని సూచించారు. ముత్తహీర్ షా ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రెబ్బెన మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి అడవిలోని కలుషితమైనటువంటి నీళ్ల రావటం, కాలువల





ముత్తడి నీళ్లు పెద్ద కాలువలో పోక రెబ్బెన సబ్ స్టేషన్ నుంచి ఎస్సీ కాలనీ వెనుక నుండి ఎన్టీఆర్ కాలనీలోనికి భారీ వరదరావడంతో నీటిలో మునిగినటువంటి ఇండ్లు, వరి ధాన్యం తడవడం జరిగిందని స్థానికులు తెలిపారు. వర్షాకాలం వస్తే ఇబ్బందులకు గురవుతున్నటువంటి కాలనీవాసులు ఎన్టీఆర్ కాలనీలో పరిస్థితి చూడడానికి రెబ్బెన ఎమ్మార్వో, రెబ్బెన ఎస్సై,గ్రామ సెక్రెటరీ,వివిధ పార్టీ నాయకులు పరిశీలించడం జరిగింది. అనంతరం కాలనీ నివాసులందరూ వచ్చిన, అధికారులకు నాయకులకు దీనికి వేరే మార్గం చూడాలని ఎప్పుడూ వర్షాకాలం వస్తే ఇదే ఇబ్బంది పడుతున్నామని మొర పెట్టుకున్నారు.

## స్తంభించిన జనజీవనం.16 గ్రామాలకు రాకపోకలు బంద్

జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు కెరమెరి మండలంలోని అనర్పల్లి, లక్ష్మాపూర్, గోరియాగూడ వాగులు ఉద్రిక్తంగా ప్రవహిస్తున్నాయి. వాగు అవతల ఉన్న దాదాపు 16 గ్రామ ప్రజలు వాగు పొంగిపొర్లడంతో చేసేదేమీ లేక గ్రామాల్లోనే ఉండిపోయారు. అత్యవసర సమయంలో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే తమ పరిస్థితి ఏంటని వాళ్ళు వాపోతున్నారు. పదేళ్లు గడుస్తున్న అనార్పల్లి, లక్ష్మాపూర్ వాగులపై వంతెనలు మంజూరు అయినప్పటికీ నేటి వరకు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే అనర్పల్లి,లక్ష్మాపూర్ వాగులపై అసంపూర్తిగా ఉన్న వంతెన పనులను పూర్తి చేయాలని, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు. అన్నారుపల్లి లక్మాపూర్, గోరియాగూడ వాగు ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. వాగు అవతల ఉన్న ప్రజలు సాహసం చేసి వాగులను దాటి బయటకు రావద్దని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### భారీ వర్షాలకు జలమయమైన రెబ్బెన ఎన్టీఆర్ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడానికి హుటాహుటిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి కాలనీని సందర్శించారు. అడవిలోని పోడు భూముల నుండి, కాల్వ ముత్తడి నుండి వచ్చిన వరద నీరు పెద్ద కాల్వల ద్వారా వెళ్లలేక, రెబ్బెన సబ్ స్టేషన్ మీదుగా ఎస్సీ కాలనీ వెనుక నుండి ఎన్టీఆర్ కాలనీలోకి ప్రవహించడంతో ఇండ్లు పూర్తిగా నీట మునిగాయని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద ప్రభావిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వరద నీటితో ఇళ్లలోకి చేరిన బురద, తడిసిన వరి ధాన్యం, ఇతర సామాగ్రిని చూసిన ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు ఏటా వర్షాకాలంలో ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని, దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే కోవాలక్ష్మి స్పందించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెబ్బెన ఎమ్మార్వో, ఎస్సై, గ్రామ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే వరద నీటిని మళ్లించడానికి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించాలని,అధికారులకు సూచించారు. ఈ కష్టకాలంలో ప్రజలకు అండగా ఉంటానని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

### నిరాశ్రూరాలైన టేకం సరోజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు రేకులగూడెంకు వరద ముప్పుతో గూడెంలోని ఇండ్లలోకి నీరు చొచ్చుకు వచ్చిందని విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ సందర్శించిన అనంతరం మాట్లాడారు.. రేకులగూడెంకు చెందిన టేకం సరోజ ఇల్లు వర్షంలో ఇంటి సామాగ్రి పూర్తిగా కొట్టుకపోవడంతో నిరాశ్రలై దిక్కుతోచని స్థితిలో ఉన్నదని రెబ్బెన తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. వెంటనే రెబ్బెన సీఐ,ఎస్ఐలు సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సరోజ కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని, కాల్వకు అడ్డంగా చిన్న కల్వర్టు ఉండడంతో నీరు పూర్తిస్థాయిలో వెళ్లకపోవడంతో గ్రామం ముంపుకు గురవుతుందని తెలిపారు. వెంటనే మరమ్మత్తులు చేసి గూడెం ప్రజలను వారి ఇళ్లను కాపాడాలని అన్నారు.రెబ్బెన గ్రామపంచాయితీ సబ్ స్టేషన్ రోడ్డులో వట్టివాగు కాలువలో చెత్త,పూడిక ఉండటం వలన వరద ఉధృతితో రోడ్డులు,కాలనీలు జలమయం అయ్యాయి.గ్రామపంచాయితీ సెక్రటరీ రవీందర్,సిబ్బంది జెసీబితో పూడిక తీపించారు.నంబాల వాగు బిడ్జ్ పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని, దానిని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రెవెన్యూ ఆర్ఐ లు ఉదయ్ కిరణ్, ప్రేమ్ కిరణ్ ఇండ్ల పరిస్థితి వివరాలు నమోదు చేసుకున్నారు.

### ఉచ్చుమల్ల వాగులో లెవెల్ వంతెన ను వరద నీటిని పరిశీలించిన సామాజిక కార్యకర్త

పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామానికి అనుకోని ఉన్న ఎర్రగుంట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పై నిర్మించిన ఉచ్చుమల్ల వాగు పై లో లెవేల్ వంతేన ను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ నీటి ప్రవాహంన్ని పరిశీలించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని, పిల్లలు, వృద్దులను ఇంట్లోనే సురక్షితంగా ఉండి వాగులు నదులు లో లెవెల్ వంతెన లు పొంగి పొర్లుతున్నాయి. వాటిని చూడటానికి ప్రయత్నం చెయ్యకూడదన్నారు. లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## మత్తుతో భవిష్యత్తు అంధకారం..



**మందమర్రి , ఆగష్టు 13(ప్రజాజ్యోతి):**

మందమర్రి మాదకద్రవ్య విముక్తి భారత్ పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న చైతన్య కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను పిల్లలు యువత అని తారతమ్యాలు లేకుండా అలవాటు చేస్తూ కొన్ని సమాజ వ్యతిరేక దుష్ట శక్తులు ప్రయత్నిస్తు న్నాయని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో కలిసి మత్తు పదార్థాలకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, వివిధ విభాగాల అధికారుల ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు నేడు సెలవు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల లకు నేడు ( 14 గురువారం ) సెలవును ప్రకటించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. ఈ మేరకు కలెక్టర్ సంబధిత విద్య అధికారులకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు . వాతావరణ శాఖ నివేదిక ప్రకారం భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు ఉన్నాయన్నారు . 14 న మంచిర్యాల జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల కోసం అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి , సౌకర్యవంతంగా ఉండటానికి మూసివేయ బడతా యని తెలిపారు . అయితే సెలవు తీసుకోవడానికి ఇష్టపడని సంబంధిత ఉపాధ్యా యులు అధికారిక పనులకు హాజరు కావాలని, అందువల్ల, జిల్లాలోని అన్ని మండల విద్యా అధికారులు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ సెలవు అనగా 14 నాటి గురించి అందరికి తెలియజేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఏదైనా విచల నాన్ని తీవ్రంగా సమీక్షిస్తామని ,సూచనలను పాటించని పాఠశాలలపై అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తన ఆదేశాలలో పేర్కొన్నారు.



## మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయాలి

### సింగరేణి డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు

**మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

నేడు దేశంలో యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన మాదకద్రవ్య వ్యతిరేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వాడకం అత్యంత ప్రమాదకరమైందని, గతంతో పోలిస్తే నేడు మాదక ద్రవ్యాలు, గంజాయి విచ్చలవిడిగా వివిధ రూపాల్లోలభ్యమవుతుండటంతో యువకులు, విద్యార్థులు కూడా వీటికి బలైపోతున్నారని ఇది సమాజపరంగా అతి ఘోర పరిణామ మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ వ్యక్తి ఈ విషయంలో తీవ్రంగా స్పందించాలని,



మాదకద్రవ్యాల దురలవాటుపై పోరాటం చేయాలని, దీనికి సంబంధించిన సమాచారం ఏదైనా ఉన్నట్లయితే సంబంధిత ప్రభుత్వాధికారులకు అందిస్తూ, వీటి వినియోగాన్ని అరికట్టడానికి సహకరించాలన్నారు . భారతదేశం గొప్ప మానవ వనరులు గల దేశమని, ఇటువంటి దేశంలో మానవ వనరులను కలుషితం చేస్తున్న, నిర్వీర్యం చేస్తున్న మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండి, ఈ దురలవా టును సమూలంగా అంతం చేయడానికి కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి ఎం. సుభాని మాట్లాడుతూ, గతంలో వివిధ కారణాలతో దేశాల మధ్య యుద్ధాలు జరుగుతుండేవని, ఇప్పుడు తమకు గిట్టని దేశం పై యుద్ధం చేయడం కన్నా ఆ దేశంలోని యువతకు మాదక ద్రవ్యాలను సరఫరా చేసి, యువతను నిర్వీర్యం చేయడం ద్వారా తమ దుష్టపన్నాగా లను అమలు జరుపుతున్నాయని విమర్శించారు. కనుక మాదక ద్రవ్యాలనుండి యువతను ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఒక దేశభక్తియుతమైన కార్యక్రమం గా ప్రతీ ఒక్కరు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గు మార్కెటింగ్ శాఖాధిపతి తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు వేసింది మా బాగు కోసమే కదా.. బతుకులు మారుతాయని కదా

### గోసలు చూడండి.. బాధలు వినండి.. రహదారి సమస్యలు తీర్చండి

**ఆసిఫాబాద్: (ప్రజాజ్యోతి) ఆగస్టు13**

ఆసిఫాబాద్ జిల్లాలోని రహదారుల పరిస్థితి దయనీయంగా మారినట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధికారులను కోరుతున్నారు. గోసలు చూడండి.. బాధలు వినండి.. రహదారి సమస్యలు తీర్చండని జిల్లా ప్రజానీకం వేడుకొంటుంది. సరండి గ్రామపంచాయతీ గ్రామ మీదుగా ఖిరిడీ, లింబుగూడా, ఇందాని, మోకాసిగూడా. ఇతర అనుసంధానం ఉన్న గ్రామాల ప్రజలు, వాహనాలతో నిత్యం వాంకిడి మండల కేంద్రానికి వెళ్ళే మార్గంలో రహదారి సగానికిపైగా దెబ్బతింది.రోడ్డుకు ఇరువైపులా గుంతలు అలుముకున్నాయి. ఈ రహదారిపై ప్రయాణించడం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఒక్కోసారి ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. స్థానికులు. రోడ్డుపై ప్రయాణం చేస్తుంటే నరకప్రాయంగా ఉందని వాహనదారులు వాపోతున్నారు. మండల పరిధిలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులు దుస్థితి సైతం ఈవిధంగానే రహదారులు దెబ్బతిని ప్రమాదంగా ఉన్నాయని, అధ్వానంగా తయారయ్యాయని ఆయా గ్రామస్తులు పేర్కొంటున్నారు. రోడ్లపై అనేక విచ్చలవిడిగా ప్రమాదపు గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. దీంతో ప్రయాణం అత్యంత దయనీయంగా, నరకప్రాయంగా ఉందని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు వచ్చినప్పుడు వచ్చే మురుగునీరంతా స్తంభించి, రోడ్డుపైకి చేరి, గుంతల్లో చేరడంతో ఏర్పడిన గుంతలు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా తయారయిందన్నారు. ఇక రాత్రి ప్రయాణ సమయాల్లో ప్రాణాలకు తెగించి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రహదారిపై,రహదారి ఇరువైపులుగా అలుముకుని ఉన్న గుంతలు, ఏర్పడిన గుంతల వల్ల వాహనాలు ఒక పక్కకు వెళ్లి ఎక్కడ ఏ ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితని తెలిపారు. వాహనాలు ఒరిగి వెళ్లే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికి మరమ్మతులు చేయాలని పలు ప్రజలు, వాహనదారులు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆరోపించారు. పలు మార్లు సమస్య పత్రికలలో వచ్చిన అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారుల ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.కొన్ని గ్రామాల రహదారుల రోడ్డుపై కంకర తేలి ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. రాకపోకలు సాగిస్తున్నప్పుడు కంకర రాళ్లు పక్కపొంటి పోతున్న, నడుస్తున్న పాదచారులకు తాకుతున్నాయని తెలిపారు.ఇలాంటి రహదారులపై నిత్యం రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.ప్రభుత్వం మండలంలోని,జిల్లా లోని రహదారులకు మరమ్మతులకు నిధులు కేటాయించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మరమ్మతులు చేయించాలని పలువురు ప్రజలు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రమాదకరంగా రహదారులు ప్రాణాలు పోతే

ప్రమాదకరంగా రహదారులు ఉన్నాయని అనుకోని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోతే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని పలువురు ప్రజలు బాహాటంగా అంటున్నారు.అనేక కొన్ని రహదారులపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు నరకాన్ని చూపిస్తున్నాయంటున్నారు. రహదారలపై చిన్నవి ఏర్పడి పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతున్నాయని,అవి రోజురోజుకు మరింతగా పెరుగుతుండటంతో రహదారలుపై వెళ్లాలంటేనే భయమేస్తోందని జంకుతున్నారు.అధికారులు తక్షణమే స్పందించాలని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో, మండలాల్లో రోడ్లన్నీ గోతులమయంగా తయారయ్యాయని,ఏండ్లు గడుస్తున్నా..మోక్షం మరమ్మతులకు నోచుకోవడం లేదని, ప్రభుత్వాలు మారినా రోడ్ల దుస్థితి మారడం లేదంటున్నారు.దెబ్బతిన్న రోడ్లకు నిధులు విడుదల చేసి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.చెప్పిచెప్పి నోర్లు, చూసిచూసి కండ్లు, నడిచినడిచి, ప్రయాణించి,ప్రయాణించి అలసిపోయి రోడ్లు బాగు కావడం లేదని దెబ్బతిన్న రోడ్ల బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎవరికి చెప్పుకోవాలి, ఎవరి వద్దకు పోవాలి, ఎక్కడ మొరపెట్టుకోవాలి అంటూ తమని తాము ప్రశ్నించుకుంటున్నారు.ఓట్లు వేసింది మా బాగు కోసమే కదా.. బతుకులు మారుతాయని కదా మరి మారవే ఎందుకిలా లోపాలు ఎక్కడున్నాయని గ్రామాల ప్రజలు తమని తాము తమ అంతరాత్మను అడుగుతున్నారు. మీడియా పాత్రికేయులు సమస్యలు నిత్యం రాస్తున్నప్పటికి అధికారులు, ప్రభుత్వం చూస్తున్నప్పటికి స్పందించడం లేదేందుకు.. తెలియడం లేదా తమ దాకా పోవడం లేదా.. పోయిన పోనట్లుగా ఉంటున్నారా అనేది ప్రజలలో నెలకొన్న అనేక ప్రశ్నార్థకాలకు సమాధానాలు దొరికేనా.. రోడ్లు బాగుపడేనా అనేది తెలియని రహస్యమే అనేది గమనార్హం.



# మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు



వాంకిడి,ఆగస్టు 13(ప్రజాజ్యోతి )

వాంకిడి మండలంలోని ప్రజలను మాదక ద్రవ్యాలపై చైతన్య వంతులను చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాలపై నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద స్థానిక ప్రజలకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి వాంకిడి ఎస్ఐ తులసిరాంతో పాటు %ూూ×% పోశెట్టి హాజరై మాట్లాడారు... మాదకద్రవ్యాల వాడకం రోజు రోజుకు పెరుగుతుందని, దాన్ని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా యువత పెడదారి పడుతున్నారని, అది ఒక వ్యసనంగా మారుతుందని చెప్పారు. ఇదిలాగే కొనసాగితే మానవతా విలువలు తగ్గిపోవడంతో పాటు కుటుంబాల విచ్ఛిన్నమై, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అందువలన ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా జీవించాలని చెప్పారు. విహార యాత్రలకు వెళ్లడంతో పాటు కుటుంబ సభ్యులతో గడపాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం నుంచి విముక్తులను చేయాలన్నారు. మాదకద్రగాలు వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## భీమారం ఐటిడిఏ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం ద్వారా 7 లక్షల 5 వేల ఆదాయం

ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా

మంచిర్యాల, 13, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):
మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఏ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బుధవారం బహిరంగ వేయగా 7 లక్షల 5 వేల ఆదాయం వచ్చినట్లు ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి శ్రీమతి ఖుష్బూ గుప్తా తెలిపారు. వచ్చిన ఆదాయం తో నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి బుధవారం భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. తొమ్మిది మంది స్థానికులు, వ్యాపారస్తులు పోటాపోటీగా వేలం లో పాల్గొన్నారని చివరివరకు వేలం లో పోటా పోటీగా పాల్గొని 7 లక్షల 5 వేల లకు భీమారం కు చెందిన ఆకుదారి బాబు నెగ్గించుకున్నారని ప్రాజెక్టు అధికారిణి తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు వేలంపాట కమిటీ సభ్యులు (ఐటీడీఏ అధికారులు) ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి నర్సయ్య, ఉద్యాన అధికారి సందీప్ కుమార్, మంచిర్యాల జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్, ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి, ఫారెస్ట్ డిప్యూటీ రెంజర్ సుధాకర్, బీట్ ఆఫీసర్ అంజిత్, నర్సరీ సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.



# నిరశ్రూరాలైన టేకం సరోజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్

రెబ్బెన,ఆగస్టు 13(ప్రజాజ్యోతి )



కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలో రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు రేకులగూడెం కు వరద ముప్పు తో గూడెంలోని ఇండ్లలోకి నీరు చొచ్చుకు వచ్చిందని విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ గారు సందర్శించిన అనంతరం మాట్లాడుతూ రేకులగూడెం కు చెందిన టేకం సరోజ ఇల్లు వర్షంలో ఇంటి సామాగ్రి పూర్తిగా కొట్టుకపోవడంతో నిరాశ్రలై దిక్కుతోచని స్థితిలో ఉన్నదని రెబ్బెన తాసిల్దార్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది వెంటనే రెబ్బెన సీఐ. ఎస్ఐ గార్లు సందర్శించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి సరోజ కుటుంబాన్ని ఆదుకొని ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని మరియు కాల్వకు అడ్డంగా చిన్న కల్వర్టు ఉండడంతో నీరు పూర్తిస్థాయిలో వెళ్లకపోవడంతో గ్రామం ముంపుకు గురవుతుందని వెంటనే మరమ్మత్తులు చేసి గూడెం ప్రజలను వారి ఇళ్లను కాపాడాలని అన్నారు గూడెం సందర్శించిన పోలింగ్ బూత్ అధ్యక్షులు నంది శేఖర్. సిపిఐ నాయకులు రాయల నర్సయ్య కాంగ్రెస్ నాయకులు మద్దెల సురేందర్ రాజు. దుప్పనాయక్. తిరుపతి నాగవెల్లి సుధాకర్. భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయాలను అరికట్టాలి.



మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 13 ప్రజా జ్యోతి

మందమర్రిలో యదేచ్చగా గుడుంబా విక్రయాలు కొనసాగుతున్నాయని ఇట్టి గుడుంబా విక్రయాల పై దాడులు నిర్వహించి అరికట్టాలని సదా సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని సదాసేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు సంగి సంతోష్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సదా సేవా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ మాట్లాడుతూ మందమర్రిలో గుడుంబా విక్రయాల వల్ల దొరల బంగ్లా, పాల చెట్టు, ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో చాలా మంది గుడుంబాకు బానిస అయ్యారని గడచిన సంవత్సర కాలంలో సుమారు 15 మందికి పైగా ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేస్తూ రోజు వారి వేతనాన్ని సారా త్రాగుటకే ఖర్చు చేసుకుంటున్నారని తెలిపారు, ఎక్సైజ్ శాఖ వారు తనిఖీలు పకడ్బందీగా చేపట్టి గుడుంబా విక్రయాలు అరికట్టాలని విన్నవించారు, ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుద్దాల జనార్దన్, మహేందర్, తోట శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## వెనుక వైపు నుండి అదే డౌన్ లోడ్ పై గూడ్స్ ట్రైన్ రివర్స్ వచ్చి ఢీకొట్టడంతోరైల్వే సర్వీస్ లేబర్ షేక్ జంషీద్ అక్కడికక్కడే మృతి

సిర్పూర్ టౌన్: ఆగస్టు 13.ప్రజా జ్యోతి న్యూస్::

కొముంరం భీమాసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల ఆరెగుడ గ్రామ సమీపంలో గూడ్స్ ట్రైన్ ఢీకొని షేక్ జంషీద్ మృతి చెందిన చెందడంతో వారి ఇంట్లో విషాద చాయలు అములు కున్నాయి .కాగజ్నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు అనగా తేదీ 13-08-2025 రోజున ఉదయం 5:40 గంటలకు రైల్వే కాంట్రాక్టు లేబర్ , ప్రవీణ్, మరియు సర్వేస్ అనే ముగ్గురు నైట్ పెట్రోలింగ్ చేస్తూండగా, ఆరెగూడ సమీపంలో డౌన్ లైన్ పై ఆపోజిషన్ డైరెక్షన్లో పెట్రోలింగ్ చేస్తూ వెళ్ళు చుండగా వెనుక వైపు నుండి అదే డౌన్ లైన్ పై గూడ్స్ ట్రైన్ రివర్స్ లో వచ్చి ఢీకొట్టడంతో షేక్ జంషెడ్ అక్కడికక్కడే మృతి చెందారని అన్నారు.



మరియు ప్రవీణ్ కు చెయ్యి విరిగినది, ప్రవీణ్ చికిత్స నిమిత్తము హైదరా బాద్ కు అంబులెన్స్ లో తరలించారనీ అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.ఇన్వెస్టిగేషన్ అనంతరం షేక్ జంషద్ మృతదేహానికి శవ పంచానామా పరీక్షలు జరిపించిన అనంతరము దహన సంస్కారాల నిమిత్తం మృతిని భార్య అయిన సమీరా బేగం కు మృతదేహాన్ని అప్ప గించామని కాగజ్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే. సురేష్ గౌడ్ తెలిపారు.

## సిర్పూర్ (టి) నియోజక వర్గ రాజ్ న్యూస్: రిపోర్టర్ నీరటి శ్రీధర్ మృతి

కుటుంబంలో విషాద ఛాయలు

సిర్పూర్ టౌన్: ఆగస్టు 13. ప్రజా జ్యోతి న్యూస్::



కొముంరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రానికి చెందిన రాజ్ న్యూస్:సిర్పూర్(టి)నియోజకవర్గ రిపోర్టర్ నీరటి శ్రీధర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అములు కున్నాయి, నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు శ్రమించే జర్నలిస్ట్ శ్రీధర్ స్వర్గస్తులైన విషయాన్ని ప్రజలు జీర్ణిం చు కోలేకపోతున్నారు.వారి భౌతిక దేహానికి చూడ దానికి భారీ సంఖ్య లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు,స్నేహితులు బంధుమిత్రులు,వివిధ ప్రాంతాల నుండి చేరు కున్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు.నీరటి శ్రీధర్ ఇక మా మధ్యలో లేరని మనసును తాకిన తీరని దుఃఖం, మాటల్లో చెప్పలేని వేదన. వారు మా మధ్యలో లేకు న్నా మనసులో శాశ్వతం గా నిలిచి ఉన్నారని, శ్రీధర్ నవ్వు,స్నేహం,ఆప్యాయత జ్ఞాపకాల రూపంలో ఎప్ప టికీ మనతోనే ఉంటాయని వారిని నివాళులు అర్పిం చారు.పరమపిత శరణుని చేరిన శ్రీధర్ ఆత్మకు నిత్య శాంతి చేకూరాలని మన స్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ గాఢ విషాద సమయంలో వారి కుటుంబానికి హృద యపూర్వక సానుభూతి,ధైర్యం, మరియు ఆదరణ దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.అనారో గ్యం మరణించిన రిపోర్టర్ నీరటి శ్రీధర్ వారి జీవితా న్ని ప్రజల కొరకు అంకితం చేశారని,ప్రజలే పరమా వధిగా భావించి నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు తప్పన పడుతూ, ప్రభుత్వ అధికారులతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరుపేదలకు అండగా,సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ సేవలందించారు.

## బూరుగుడా జడ్పీ పిఎస్ స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ కోసం గ్రామస్థుల డిమాండ్

వాంకిడి,ఆగస్టు 13(ప్రజాజ్యోతి )

బూరుగుడా గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ప్రతి వర్షాకాలంలో ఒర్రెలు పొంగి వరదనీరు ముంచెత్తుతుంది. దీని కారణంగా పాఠశాల ఆవరణలో నీరు నిల్వడంతో విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం ఈ పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.గ్రామస్థులు, తల్లిదండ్రులు ఈ పరిస్థితిని పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం రాలేదు. వరదల సమయంలో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల చుట్టూ వెంటనే బలమైన ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.